పత్రిక ప్రకటన  కాకినాడ, అక్టోబరు 4, 2019.

## వన్యప్రాణి సంరక్షణ జీవన విధానం కావాలి

### జిల్లాలోఎకో టూరిజంతో అవకాశాలు - వన్యప్రాణి వారోత్సవాల్లో జిల్లా కలక్టరు డి.మురళీధర్‌రెడ్డి

మానవ మనుగడలో భాగంగా వన్యప్రాణి సంరక్షణ జీవన విధానంలో ఒక భాగం కావాలని కలక్టరు డి.మురళీధర్‌రెడ్డి పేర్కొన్నారు. వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం జెఎన్‌టియు కాకినాడలో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో కలక్టర్ డి.మురళీధర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సాంస్కృతి, సాంప్రదాయాల్లో జంతువులకు అత్యంత ప్రాముఖ్యం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ విధంగా జంతువులు మానవ జీవితంలో మమేకమై వున్నాయన్నారు. వన్యప్రాణి ప్రాంతాలను ప్రతి ఒక్కరూ సందర్శించాలని వాతావరణ సమతుల్యం పరిసరాల పరిరక్షణకు వీటిని రక్షించవలసిన ఆవశ్యకత వుందన్నారు. జిల్లాలో పర్యాటకులను ఆకర్షించే విధంగా అభయారణ్యాలున్నాయని వీటిని అందరూ సందర్శించి ప్రకృతి అందాలను ఆస్వాదించాలన్నారు. వన్యప్రాణి సంరక్షణపై విస్తృత ప్రచారం చేపట్టాలని ఆయన సూచించారు. భూమిమీద బయో సైకిల్ సమతుల్యం కోసం అన్ని రకాల ప్రాణులను సంరక్షించుకోవలసిన అవసరం వుందన్నారు. జిల్లాలో అభయారణ్యం, ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన తీర ప్రాంతం పర్యాటకులను ఆకట్టుకుంటున్నాయని కలక్టరు తెలిపారు.

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో కాలుష్యం, రేడియేషన్‌తో పలు పక్షు జాతుల సంతతి అంతరించిపోతుందన్నారు. వీటిని పరిరక్షించుకోవలసిన అవసరం వుందన్నారు. గతంలో వున్న జంతు వేట చట్టాల నియమ నిబంధనల మూలంగా తగ్గిపోవడం ఆహ్వానించదగిన విషయం అన్నారు.

జిల్లా వన్యప్రాణుల సంరక్షణ అధికారి అనంతశంకర్ మాట్లాడుతూ జిల్లాలో కోరంగి, పాపికొండల అభయారణ్యాలు కోస్టల్ తీరప్రాంతంలోనే మడ అడవులకు ప్రత్యేకత కలిగి వున్నాయన్నారు. జిల్లాలో ప్రతి ఏటా వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. దేశంలో ఏటా నిర్వహించే గణాంకాల్లో 3 వేల పులులు ఉండగా జిల్లాలో

3 పులులు వున్నాయన్నారు. జిల్లాలో అంతరించిపోతున్న అటవీ ప్రాంతాన్ని అభివృద్ధి పరిచే విధంగా చర్యలు చేపడుతున్నట్టు డిఎఫ్ఓ తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న విశాఖపట్నం పోస్ట్‌మాస్టర్ జనరల్ ఎమ్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలోని కోరంగి అభయారణ్యాల అందాలపై పోస్టల్ శాఖ ప్రత్యేక కవర్‌ను రూపొందించిదన్నారు. దీని ద్వారా అభయారణ్యాల సంరక్షణ అధ్యయనంతోపాటు జంతువులపై ప్రజల్లో అవగాహన కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా పోస్టల్‌శాఖ రూపొందించిన ప్రత్యేక కవర్‌ను కలక్టర్ డి.మురళీధర్‌రెడ్డి, ఎమ్మెల్యే చంద్రశేఖర్‌రెడ్డి ఆవిష్కరించారు. ధాత్రి, ఈడిసి స్వచ్ఛంద సేవా సంస్థలు రూపొందించిన తేనెటీగల పెంపకం బాక్సులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మడ( Mangro) మిత్ర సభ్యులకు గుర్తింపు కార్డులను జారీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి నందినిసలారియా, డిఎఫ్ఓ ఆర్.శ్రీనివాసరావుతోపాటు అటవీశాఖాధికారులు, వన్యప్రాణి ప్రేమికులు, తదితరులు పాల్గొన్నారు.

(సమాచార శాఖ చే జారీ)